కర్నూలు | నంద్యాల
వార్త
28 ఏప్రిల్ 2026 మంగళవారం పేజీలు 4

# ప్రజా ఫిర్యాదులు వేగంగా.. పరిష్కరించాలి

**: 1100 కాల్ సెంటర్ ఫీడ్‌బ్యాక్‌పై చర్యలు తీసుకోవాలని సూచన**



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. అధికారుల లాగిన్‌లలోకి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. 1100 కాల్ సెంటర్ ద్వారా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్న నేపథ్యంలో, ఫీడ్‌బ్యాక్‌లో ప్రజలు సంతృప్తి వ్యక్తపరిచేలా పని చేయాలని తెలిపారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డీఆర్వో చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య, సునీతతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో..
# భానుడి.. భగ భగ..!

**- 42 దాటిన ఉష్ణోగ్రతలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**బనగానపల్లె, ఏప్రిల్ 27 ప్రభాత వార్త:** బనగానపల్లె పట్టణం మరియు పరిసర మండలాల్లో ఎండలు రోజు రోజుకు తీవ్రరూపం దాల్చుతున్నాయి. భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో రహదారులు పూర్తిగా నిర్మానుష్యంగా మారుతున్నాయి. అత్యవసరం తప్ప ప్రజలు బయటకు రావడానికి భయపడే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మండలంలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటినట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎండల తీవ్రతతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. రోజువారీ పనులు కూడా ప్రజలకు భారంగా మారాయి. ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు మండే ఎండలో పని చేయాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటపొలాల్లో పనిచేసే సమయంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని వ్యాపార కేంద్రాలు కూడా మధ్యాహ్న సమయంలో వెలవెలబోతున్నాయి. దుకాణదారులు, చిన్న వ్యాపారులు కస్టమర్లు రాక తగ్గిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ఎండ తీవ్రతతో అలసటకు గురవుతున్నారు. వైద్యులు మరియు అధికారులు ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా డీహైడ్రేషన్, సన్‌స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండటం మంచిదని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని స్పష్టం చేస్తున్నారు. బయటకు వెళ్లేటప్పుడు తలపై గుడ్డ, టోపీ లేదా గొడుగు ఉపయోగించడం, తగినంత నీరు తీసుకోవడం, చల్లని పానీయాలు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం అవసరమని సూచిస్తున్నారు. అదేవిధంగా ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు పేర్కొంటున్నారు. ఇక పశువులపై కూడా ఎండ ప్రభావం పడుతోంది. పశువులకు తగినంత నీరు, నీడ కల్పించాలని పశుసంవర్ధక శాఖ అధికారులు సూచిస్తున్నారు. మొత్తంగా భగభగ మండే ఎండలతో బనగానపల్లె మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వచ్చే రోజుల్లో కూడా ఎండలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని హెచ్చరిస్తున్నారు.




# పెట్రోల్, డీజిల్.. సమృద్ధిగా ఉంది

**: ఆందోళనతో అధిక కొనుగోళ్లు వద్దు**
**: జిల్లాలో ఇంధన నిల్వలు సరిపడా ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం**



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అవసరానికి మించి కొనుగోళ్లు చేయవద్దని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, ఎస్పీ కలిసి ఇంధన సరఫరా పరిస్థితిపై వివరాలు వెల్లడించారు. కలెక్టర్ వివరాల ప్రకారం, జిల్లాలో పెట్రోల్ రోజువారీ సగటు వినియోగం 2,37,000 లీటర్లు కాగా, ప్రస్తుతం 9,16,000 లీటర్ల నిల్వ ఉంది. అదనంగా 11,00,000 లీటర్లు రవాణాలో ఉండడంతో మొత్తం సుమారు 20 లక్షల లీటర్ల స్టాక్ అందుబాటులో ఉందన్నారు. ఈ నిల్వ దాదాపు 9 రోజులకు సరిపోతుందని తెలిపారు. డీజిల్ విషయంలో రోజువారీ వినియోగం 3,17,000 లీటర్లు కాగా, 5,92,000 లీటర్ల నిల్వతో పాటు 11,86,000 లీటర్లు రవాణాలో ఉన్నాయని, మొత్తం 17,73,000 లీటర్ల స్టాక్ ఉండి సుమారు 6 రోజులకు సరిపోతుందని వివరించారు. ప్రజలు ఆందోళనతో అధికంగా కొనుగోళ్లు చేయడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడిందని కలెక్టర్ పేర్కొన్నారు. బంకుల వద్ద క్యూ లైన్లు, బ్యారెల్స్, టిన్లలో నిల్వ చేసుకోవడం వంటి చర్యలు పరిస్థితిని మరింత క్లిష్టం చేశాయని తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద కస్టోడియన్ అధికారులను నియమించామని, పోలీస్ శాఖ సహకారంతో జన సమూహ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. అక్రమంగా నిల్వ చేసే వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేస్తున్నామని, ఇకపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజలు భయాందోళనలకు గురై ఇంధనం అధికంగా కొనరాదని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చెందుతున్నాయని, అవి ప్రజల్లో గందరగోళానికి దారితీస్తున్నాయని తెలిపారు. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధికి విద్యుత్తే.. ప్రధాన ఆధారం

**: పిన్నాపురం గ్రీన్కో ప్రాజెక్టుపై ప్రశంసలు**
**: ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు**
**: త్వరలో కర్ణాటకలో 3000 మెగావాట్ల ప్రాజెక్టు**



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఒక దేశం లేదా ప్రాంతం అభివృద్ధి పూర్తిగా విద్యుత్‌పై ఆధారపడి ఉంటుందని కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేలచంద్ర జోసెఫ్ జార్జ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఓర్వకల్లు మండలం పిన్నాపురంలో గ్రీన్కో సంస్థ ఏర్పాటు చేసిన ఇంటెగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పిన్నాపురం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుగా నిలుస్తుందని, కర్నూలు జిల్లాకు ఇది ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని తెలిపారు. దేశ అభివృద్ధికి విద్యుత్తు అత్యవసరమని, ఒక విద్యుత్ ప్రాజెక్టు స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అటవీ శాఖ వంటి అనేక అనుమతులు అవసరమవుతాయని చెప్పారు. ఈ అన్ని అడ్డంకులను అధిగమించి ప్రాజెక్టును నిర్మించిన గ్రీన్కో సంస్థను అభినందించారు. పిన్నాపురం పంప్ స్టోరేజ్ స్టేషన్‌ను పరిశీలించిన తర్వాత ఇది అత్యుత్తమ ప్రాజెక్టుగా అభివర్ణించారు. కర్ణాటకలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి ..

• వివరాలు 2లో

## అర్జీదారులు సంతృప్తి
# చెందేలా పరిష్కారం

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఆర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు అధికారులు పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక సమావేశ భవనంలో ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు 13 ఆర్జీలు రాగ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని ఆర్జీలు వివిఎస్ ఫంక్షన్ హాల్ పరిసర కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని మరమ్మతు_లు చేపట్టాలని యు నాగన్న ఆర్జీ సమర్పించారు. అపూర్వ గార్డెన్ వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగించాలని స్థానికులు భాస్కర్, జయరాం, రమేష్‌రెడ్డి తదితరులు విన్నవించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్యాధికారి డా.ఎం రఘు, కార్యదర్శి నాగరాజు, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదిరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల.. లీలలు చూడతరమా..!

**- మంత్రాలయం అధికారుల బాగోతం బట్టబయలు**
**- ఉన్నతాధికారులు దృష్టి సారించాలంటున్న రైతులు, ప్రజలు**




**మంత్రాలయం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోర్టు వివాదాల్లో ఉన్న భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ క్రయ, విక్రయాలకు అనుమతించకూడదు. కానీ మంత్రాలయం మండల ఐవెన్యూ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ఒక కీలక పరిణామం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. రాచుమర్రి గ్రామానికి చెందిన సర్వేనంబర్ 237లోని వివాదాస్పద భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో లాక్ తొలగించడం ఇప్పుడు అనేక అనుమానాలకు ఆవిస్తోంది.

**- ఏమిటీ వివాదం..?**

రాచుమర్రి గ్రామ సర్వేనంబర్ 237 పరిధిలోని భూమిపై గత ఎనిమిదేళ్లుగా (ఏఎస్ నం.24 ఆఫ్ 2016) ఆదోని జిల్లా అదనపు కోర్టులో న్యాయపోరాటం నడుస్తోంది. పత్రాలప్రపకారం ఈ భూమి ప్రస్తుతం విచారణలో ఉంది. ఈ స్థితిలో భూమి స్థితిగతులను మార్చడం లేదా లాక్ ఓపెన్ చేయడం చట్టరీత్యా నేరం. తాజాగా ఈ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కోసం బాధితులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదంచగా అక్కడి అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించారు. సదరు భూమి కోర్టు వివాదంలో ఉందని, దానికి సంబంధించి కోర్టు నుంచి పొందిన జడ్జిమెంట్ కాపీ సమర్పించకుండా రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యంకాదని సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. ఒకవైపు రిజిస్ట్రేషన్ శాఖ కోర్టు ఆదేశాలను గౌరవిస్తుంటే మరోవైపు తహసీల్దార్ కార్యాలయంలో ఆ భూమికి సంబంధించిన లాక్ ఎలా ఓపెన్ చేశారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమా..? లేక ఏవైనా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఇలా చేశారా..? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోర్టులో కేసు నడుస్తుండగానే రికార్డుల్లో మార్పులు..



| జిల్లా: కర్నూలు | | | | మండలం: MANTRALAYAM - మంత్రాలయం | | | | గ్రామం: RACHUMARRI - రాచుమర్రి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | Dispute ID | Sy.NO | Dispute Court | Dispute Remarks | Type of Dispute | Case or File Number | Present Status | Petitioner Name | Respondent Name | File |
| 1 | 4166871 | 237/C | Tahsildar court | CASE PENDING AT SECOND ADDITIONAL DISTRICT COURT, ADONI | Revenue Court - civil court | 24/2016 | Underenquiry | | | null |

• వివరాలు 2లో

# కల్లున్నా..కల్లు దుకాణాలు కనిపించవు..!

**: అబ్కారీ అనుమతి లేకుండా ఈత చెట్లకు కల్లుగీత..**





**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,27 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత ప్రజల అలవాట్లను ఆసరా చేసుకున్న కల్లు వా్యపారులు అనుమతిలేని కల్లు దుకాణాలు ఏర్పాటు చేసి కల్లు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక దుకాణం ఏర్పాటుకు లైసెన్స్ తీసుకుని దాని పేరుతో రెండు మూడు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. జూపాడుబంగ్లా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సూమారు 60 మందికి పైగా కల్లు గీత కార్మికులకు ఎక్సైజ్ అధికారులు లైసెన్స్‌లు మంజూరు చేశారు. అధికారులు కేటాయించిన గ్రామాల్లో వారు కల్లు దుకాణాలను నిర్వహిస్తున్నారు. అయితే తాటిపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి అల్లూరు తోపు నుంచి కలు ్లగీత కార్మికునిగా ఎక్సైజ్ అదికారుల నుండి లైసన్స్ పొందాడు. అయితే ఆ వ్యకి ్తకి ఇచ్చింది ఒక లైస్సెన్ అయితే రెండు అనుమతి లేని కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నారు. నేలగండి అక్విడెట్ సమీపంలోని కెసి కెనాల్ కట్టపై, జూపాడు సమీపంలోని జమ్ములమ్మ దేవాలయం సమీపంలో అనుమతిలేకుండా కల్తీకల్లు దుకాణాలు నిర్వహిస్తున్నారు. కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అల్లూరు ఈత తోపులోని కల్లు తెచ్చుకుని విక్రయించాల్సిన ఆ వ్యక్తి ఏకంగా అభ్కారీ శాఖ అనుమతి లేకుండా కెసి కెనాల్ పరంపోగు వెంట ఉన్న ఈత చెట్లకు కల్లు గీయిస్తున్నారు. దీంతోపాటుగా అనధికారికంగా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నారన్నది అందరికీ తెలుసు. అయితే అధికారులు మాత్రం అటువైపు చూడరనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతి లేని కల్లు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విచారణతో.. న్యాయం చేస్తాం

**: పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 121 ఫిర్యాదులు**



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 121 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుల్లో ప్రధానంగా ఉద్యోగం పేరుతో మోసాలు, సైబర్ నేరాలు, కుటుంబ వివాదాలు, భూవివాదాలు ఉన్నాయి. కోడుమూరు, మిడుతూరు, కల్లూరు, ఆస్పరి, నందవరం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను వివరించారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేసిన ఘటనలు, బ్యాంకు అకౌంట్ల నుంచి డబ్బులు మాయం కావడం, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు వంటి అంశాలు అధికంగా నమోదయ్యాయి. అందిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివ శంకర్, మస్తాన్ వలి పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరతపై..
# కాటసాని ఆగ్రహం



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో డీజిల్ కొరతతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పరిశీలించారు. గుత్తి పెట్రోల్ బంకును సందర్శించిన ఆయన, వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ కొరత నెలకొనడం కృతిమ సంక్షోభమని ఆరోపించారు. కేంద్రం సరఫరాలో ఎలాంటి లోటు లేదని చెబుతున్నప్పటికీ, డీలర్లు స్టాక్ నిల్వ ఉంచడం వల్లే సమస్య ఉత్పన్నమైందని అన్నారు. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని 70 శాతం బంకుల్లో "నో స్టాక్" బోర్డులు కనిపిస్తున్నాయని, పొరుగు రాష్ట్రాల్లో మాత్రం ఇలాంటి పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం, డీలర్లు కుమ్మక్కై కృతిమ కొరత సృష్టిస్తున్నారని కాటసాని ఆరోపించారు.

## మల్లన్న ఆలయంలో..
# మంత్రి పొన్నం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం రవాణా మరియు బిసి వేల్పర్ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం. శ్రీనివాసరావు, ఏఈఓ వెంకటేశ్వరరావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు. తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు, శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను, శ్రీశైల చరిత్ర పుస్తకంను ఈఓ శ్రీనివాసరావు అందజేసారు.



## బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు రామచంద్రుడు, మరియు 86వ బూత్ కమిటీ కన్వీనర్ చిన్న దస్తగిరి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబటి రవికుమార్ రెడ్డి సహా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలపై మహిళలు తిరుగబడాలి : సిఐ మంజునాథ్..

**: మహిళా రక్షణ యాప్‌ను ప్రతి మహిళా వినియోగించుకోవాలి.. : మహిళలపై నేరాలు–అవగాహన సభ..**

**కోసిగి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రతి మహిళా తిరుగబడి నారీభేరీ మోగించాలని కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్ పిలుపు నిచ్చారు.. సోమవారం రాత్రి స్థానిక కోసిగయ్య తేరు బజారులో మహిళలపై నేరాలు అనే కార్యక్రమంపై స్త్రీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఎస్ఐ రమేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తహశీల్దార్ వేణుగోపాల్ శర్మ, వెలుగు ఏపియం సత్యమ్మలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా అశేష మహిళలు హాజరైన ఈ సభను ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ మంజునాథ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న శారీరక, మానసిక, లైంగిక, ఆర్థిక, ముఖ్యంగా సైబర్ నేరాలు గురించి ప్రతి మహిళతో పాటు యువతులు తప్పని సరిగా తెలుసు



కోవాలన్నారు..ఈలాంటి నేరాలను ఎదురించేందుకు ప్రతి యువతి సిద్ధంగా ఉండాలని, పోలీసు శాఖ ఏర్పాటు చేసిన శక్తి యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.. ఇక అత్యవసర పరిస్థితిల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనా న్నరు.. ఇందుకు సంబందించి పోలీసుశాఖకు చెందిన 112, 181,1098, 1930 హెల్ప్‌లైన్ నంబర ్లను వినియోగించుకుని నేరాలను నియంత్రవచ్చన్నారు.. మహిళలు, యువతులు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసులతో పంచుకోవాలని, పోలీసు ఫ్రెండ్‌షిప్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమాజంలోని ప్రతి మహిళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జంకకుండా పోలీసులకు సహకరించాలనన్నారు.. ప్రతి ఒక్కరు మహిళా భద్రతకు అండగా నిలువాలని సిఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్‌రెడ్డిలు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమానికి మహిళల నుండి యువతుల నుండి స్పందన రావడంతో పోలీసులు అభినందించారు..

## దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని వినతి



**మంత్రాలయం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** ప్రభుత్వం దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందించేలా చూడాలని దివ్యాంగుల సమాఖ్య సభ్యులు బంగారప్ప, భీమేష్, దస్తగిరి, వీరేష్, ఉరుకుంద డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ రమాదేవిని కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులు చాలామంది రేషన్ షాపుల వద్ద లైన్‌లో నిలబడి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రకాల దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగుడికి గ్రామంలో ప్రతినెలా బయోమెట్రిక్ రేషన్‌ను ఇంటి వద్దకే ఇచ్చేలా అవకాశం కల్పించాలలని కోరారు.

## బాధితా కుటుంబాన్ని పరామర్శించిన యువనేత



**మంత్రాలయం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన పాలకుర్తి తిక్కారెడ్డి ముఖ్య అభిమాని అబ్దుల్ (రూప) తండ్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కారయదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి సోమవారం మాధవరం గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెట్రోల్,డిజిల్ బ్లాక్‌మార్కెట్‌ల్లో విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** పెట్రోల్, డిజిల్ బ్లాక్‌మార్కెట్‌లో అమ్మినా, అసత్యప్రచారాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్థార్ చంద్రశేఖర్ నాయక్ హెచ్చరించారు. మండలంలో వున్న మూడు పెట్రోల్ బంకులను సోమవారం రెవెన్యూ, పోలీసు, వ్యవసాయశాఖాధికారులు మూకుమ్మడిగా తనిచేశారు. గత రెండు వారాలుగా ఎన్‌హెచ్ 340సి సర్వీస్ రోడ్డు సమస్య కారణంగా శ్రీ వెంకటేశ్వర, శ్రీ కృష్ణ ఫిల్లింగ్ స్టేషన్లు పనిచేయడం లేదని తనిఖీలో వెల్లడైంది. తర్తూరు గ్రామ పరిధిలో వున్న ఐషర్ బంకు పని చేస్తుందని, అందులో ఎహెచ్ఎస్‌డి 2699 లీటర్లు,ఎంఎస్ 1550 లీటర్లు స్టాక్ ఉన్నట్లు వెల్లడైంది. రబ్బాని యజమాని ఈ నెల 27 వతేదిన ఇండెంట్ ఇచ్చారని, స్టాక్ కూడా రేపు సాయంత్రం వస్తున్నారు. ఎఓ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ సంజీవ, డిప్యూటీ తహశీల్థార్ నాగన్న పాల్గొన్నారు.

## పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టి ఏర్పాటు



**బనగానపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పశువులు, పక్షులు మరియు ఇతర మూగజీవాల కోసం బనగానపల్లె మండలంలో నీటి తొట్టిని ఏర్పాటు చేశారు. యాగంటి దేవస్థానం సమీపంలోని మారునీళ్ల చెలిమి దేవస్థానం వద్ద ఈ ఏర్పాటును చేపట్టారు. సోమవారం రోజున ఈ నీటి తొట్టిని బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి ప్రారంభించారు. రూరల్ సి ఐ మంజునాథ రెడ్డి మాట్లాడుతూ మండుతున్న ఎండల కారణంగా మూగజీవాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి దాహాన్ని తీర్చేందుకు ఈ చర్య ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. వేసవికాలంలో పశువులకు తగినంత నీరు అందేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మారునీళ్ల చెలిమి దేవ స్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బత్తుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, బత్తుల రామ్మోహన్ రెడ్డి, బత్తుల రమణారెడ్డి మరియు ఇతర సభ్యుల సహకారంతో నిర్వహించారు. మూగజీవాల సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకొనిఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సీఐ మంజునాథరెడ్డి పేర్కొన్నారు.

## బనగానపల్లెలో పెట్రోల్ బంకుల తనిఖీ

**– ఇంధన కొరత లేదని అధికారుల స్పష్టం..**



**బనగానపల్లె, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్, డీజిల్ బంకులను ఆర్డీవో నరేంద్ర నాథ్ రెడ్డి, ఎమ్మార్వో రాజీవ్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ, పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా పూర్తిగా నియంత్రణలో ఉందని, ఎక్కడా ఇంధన కొరత లేదని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వాహనాలకు, ముఖ్యంగా టూ వీలర్లకు అవసరమైన ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉందని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు "నో స్టాక్" బోర్డులు పెట్టకూడదని, అలాగే ఇంధనాన్ని క్యాన్లు, డ్రమ్‌లలో బ్లాక్ మార్కెట్‌కు విక్రయించడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని బంకులకు అవసరమైన మేరకు ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేయకూడదని, సాధారణ అవసరాలకు సరిపడా మాత్రమే వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రాలు, డ్రమ్‌లలో అధిక మొత్తంలో ఇంధనం నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాల కోసం హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు డీజిల్ అవసరమైతే సంబంధిత వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి పెట్రోల్ బంక్ వద్ద రెవెన్యూ అధికారులు పోలీసులు పర్యవేక్షణ కొనసాగిస్తారని, అక్రమ నిల్వలు లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని బంక్ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ.50,116 విరాళం



**బనగానపల్లె, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధి కోసం కడప జిల్లా ప్రొద్దుటూరు నివాసులు కుంటుమల్ల లీలకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి రూ.50,116లను విరాళంగా అందజేశారు. లీలకృష్ణ, ఆయన ధర్మపత్ని లక్ష్మీ, కుమారులు శ్రీనివాస్ మరియు వెంకట కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి నిమిత్తం విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో విరాళం అందజేయబడింది. ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని కమిటీ సభ్యులు తెలిపారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కౌతాళంలో బండిమెట్ట వేలంపాట నిర్వహన



**కౌతాళం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కౌతాళం పంచాయతీ కార్యాలయంలో బండిమెట్ట వేలంపాటను అధికారులు నిర్వహించారు. ఈ వేలంపాటలో పలువురు వేలం దారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీ మధ్య చివరికి రూ.8 లక్షల 15 వేల రూపాయలకు బోగటమ్మ వేలం హక్కును దక్కించుకున్నారు. ఎంపీడీవో స్వర్ణలత, సీఐ యుగంధర్, పంచాయతీ సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో యుఆర్డి రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, ఆంజనేయులు, పంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## గోమాతను దేశీయ మాత, జాతీయ జంతువుగా ప్రకటించాలి



**నందవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** దేశంలోని గోమాతను దేశీయ మాత, జాతీయ జంతువుగా ప్రకటించాలని ఆదోని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ కొసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, మంత్రాలయం ప్రఖండ కార్యదర్శి బెలగల్ జగదీష్, ప్రఖండ గోరక్ష ప్రముఖ గోవర్ధన్‌నాయుడుల ఆద్వర్యంలో కేంద్ర గోరక్షణ సమితి ఆదేశాల మేరకు నందవరం తహశీల్దార్ అబ్దుల్ వహబ్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని గోవులను రక్షించడానికి గోవధ చట్టాని ్న పకడ్బందిగా ప్రభుత్వం అమలు చేయాలన్నారు. మొదట గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి. గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవాలి. వాహనాల పైభాగం కనిపించేలా ప్రధాన రోడ్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి ప్రతి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేయించాలి. అక్రమ గోవధ, అక్రమ గో సంతతి వధను నిషేధించాలని డిమాండ్ల పత్రాన్ని సమర్పిస్తు గోమాతను, గో సంతతిని సంరక్షించాలని తహశీల్దార్‌ను కోరారు. గోవును రక్షించడం వల్ల గోమాతలో ముక్కోటి దేవతలు నివసిస్తారని పురాణాలు చెబుతున్నాయి. గోవు పాదాల యందు పితృదేవతలు, ముఖమున విష్ణుమూర్తి, వెన్ను యందు వరుణ దేవుడు ఉంటారు. ఆవు పాలు, పెరుగు, గోమూత్రం (పంచగవ్య) మానవ ఆరోగ్యానికి అత్యంత శ్రేష్టమైనవి ఆయుర్వేదంలో ఎంతో ప్రాముఖ్యత కలవి. గోవును దర్శించినా, గో సేవ చేసినా చేసిన పాపాలు నశిస్తాయని విశ్వాసం. గోవుకు గడ్డి పెట్టడం వల్ల సమస్త దేవతలకు ఆహారం పెట్టిన పుణ్యం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ప్రఖండ బజరంగ్దల్ ప్రముఖ ఒంటెద్దు రాముడు, ప్రతాప్, శివ, పవన్, లక్ష్మణ్, విశ్వనాథ్ గౌడ్, చాకలి ముని, తోట శివ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెండునెలలు అయినా జమకాని కందుల డబ్బులు

**– అడిగితే మండిపడుతున్న మార్ క్ఫెడ్ యంత్రాంగం**



**బేతంచెర్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ యంత్రాంగం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కందుల కొనుగోలు చేపట్టింది. అయితే కందులు కాట వేసి రెండు నెలలు అయినా నగదు జమకాకపోవడం అడిగితే మార్క్‌ఫెడ్ యంత్రాంగం మండిపడుతుందని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన బిల్ల పద్మావతి, బిల్ల శీలన్న, రత్నమ్మ అనేరైతులు మార్చి4వతేది అంబాపురం నుండి బనగానపల్లె మార్కెట్ యార్డుకు 27 క్వింటాళ్ల కందులను మార్క్‌ఫెడ్ అధికారుల అదేశాల మేరకు తరలించడం జరిగింది. అనంతరం కాటవేయడం జరిగింది. బిల్ల పద్మావతికి చెందిన 12 క్వింటాళ్ళకు గాను 5 క్వింటాళ్ళ డబ్బులు మాత్రమే జమచేయడం జరిగింది. మిగిలిన 7 క్వింటాళ్ళ విషయమై అధికారులను కొనుగోలు చేస్తున్న ప్రతినిధులను అడిగితే మండిపడుతున్నారని పద్మావతి వాపోయింది. డీఎంకు ఫోన్‌చేసి అడిగితే అన్ని కందుల డబ్బులు జమ అయ్యాయని ఎలాంటి పెండింగ్‌లు లేవని మార్చి నెలలో కాటవేసిన వాటి వన్ని క్లియర్ అయ్యాయని చెబుతున్నారని అన్నారు. కొనుగోలు ప్రతినిధులను అడిగితే ఏవరికైనా చెప్పు కొండి వస్తాయి,లారీలు వేర్వేరుగా స్టాక్ వెళ్లి ఉంటుందని అనడం జరుగుతుందన్నారు.వందల సార్లు ఫోన్‌చేసినా అధికారులు ఒక ్కసారి సమాధానం ఇవ్వడానికి విస్కుంటున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని మహిళారైతు పద్మావతి ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వధ్యేయం

**– నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్తా**



**పాములపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో ఐటీడీఏ కింద రూ.55 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. కార్పొరేట్ వైద్యాధినికి ధీటుగా గిరిజనులకు, పేద ప్రజలకు వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం సుంకులమ్మ కొట్టాలలో రూ.11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. రూ.1.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు సత్యరాజు గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, సొసైటి చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, టేకూరి నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్‌లు రామసుబ్బమ్మ, మాణిక్యమ్మ, వివిధ గ్రామాల నాయకులు ఎంపీడీవో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, డా.నాగలక్ష్మీదేవి, పశువైద్యాధికారి భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దీర్ఘ కాలిక భూ సమస్యలకు శాశ్వత పరిస్కార దిశగా కీలక అడుగు




**నంద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాఓ దీర్ఘకాలంగ పెండింగులోఉన్న భూ సమస్యలకు పరిస్కారం చూపుతూ నిషేదిత .జాబితాలో ఉన్న చుక్కల భూములు మరియు 22=ఎ(1) భూములకు సంబందించిన 56మంది రైతులకు డీనోట్ క్లిరెన్సు పత్రాలనుఅందజేసినట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి తెలిపారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజీఅర్‌యస్ హాలులోనిర్వహించినప్రజా సమస్యల పరిస్కారవేదిక కార్యక్రమంలో ఈపత్రాలు రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను సమగ్రంగా పరిశీలించి నిషేదిత బాబితాలోఉన్న భూములకు సంబందించి అర్హులైన రైతులకుడీ నోటిపికేషన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చుక్కల భేముల సమస్యను పరిస్కరించేందుకు ప్రభుత్వం 2017లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందని అ చట్టం ప్రకారము గత12 ఏళ్లగా నిరంతరాయముగా భూమిని అనుభవిస్తున్న వారికి క్రమబద్దీకరిణ చేసే అవకాశము కల్పించినట్లు వివరించారు.ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలకు కూడా తుది దశలో పరిస్కరించేందుకుచర్యలు తీసుకుంటున్నామని కలెక్టరు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు నీటి వనరులు (కుంటలు,వాగులు,వంకలు,చెరువులు)మరియు పోరంబోకు భూములను పంరక్షించడము ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాద్యత అని స్పష్మటం చేశారు. రెవెన్యు వాటర్ రిసోర్సెస్ అర్అండ్బిఇ, పంచాయితీ రాజ్ శాఖల అదికారులుసమన్వయములో ప్రభుత్వ భూముల పరరక్షణలోచురుగ్గా వ్యవహరించాలని సూచ్చించారు. గత ఐదారు సంవత్సరాలుగా వివిద కారణాలతో పెండింగులో ఉన్న చుక్కల భూములు మరియు 22ఎ(1) భూముల సమస్యలను సంబందించిన రికార్డు లను క్షుణంగా పరిశీలించి పరిస్కారించామని తెలిపారు.ఈప్రక్రియలో తహశీలుదారు అర్డిఓలు మరియు సంబందిత సిబ్బంది కీలక పాత్ర పోషించారని అబిరనందించారు. సంబందింత సర్వేనంబరు భూములను ఐజిఅర్ఎసన నిసేదిత జాబితానుంచి డీ నోటిపై చేయాలని రిజిస్ట్రార్లకు అదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.మొత్తం 56మందికి డీ నోటిపై పత్రాలు అందజేశామనిఇందులో అత్మకూరుమండలానికి చెందిన రైతులకు 63.69ఎకరాలు, నంద్యాల, డోన్ బనగానపల్లె మండలాలరైతులకు 85.51ఎకరాల విస్త్రీరణములో భూములకు సంబందించి క్లియరెన్సు పత్రాలు పంపినీ చేశామన్నారు.

## అభివృద్ధికి విద్యుత్తే.. ప్రధాన ఆధారం

**(మొదటి పేజీ తరువాయి ) :** మరియు ఇతర రాష్ట్రాల సరఫరా ద్వారా ఎటువంటి సమస్యలు లేకుండా అవసరాలు తీర్చుతున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కర్ణాటకలో శరావతిలో 125 ఎకరాల్లో 3000 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని, ఇది త్వరలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ వనరులైన పవన, సోలార్ విద్యుత్ వాతావరణ పరిస్థితులపై ఆధారపడటంతో నిలిచిపోయే అవకాశముందని, అందుకే పంప్డ్ స్టోరేజ్ విధానం అత్యంత కీలకమని వివరించారు. బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని 30 శాతానికి మించి పెంచకూడదనే విధానాన్ని ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో పంప్డ్ స్టోరేజ్ ద్వారా అధిక లోడ్ సమయంలో కూడా విద్యుత్ సమస్యలు ఉండవని తెలిపారు. గ్రీన్కో సంస్థ ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసి దేశ అభివృద్ధికి సహకరిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో కర్ణాటకకు చెందిన రాజె గౌడ, గౌరవ్ గుప్తా, గ్రీన్కో ఎండీ చలమలశెట్టి అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల.. లీలలు చూడతరమా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేయడం వల్ల అసలు హక్కుదారులు నష్టపోయే ప్రమాదం ఉంది. రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే ముందు కోర్టు ఉత్తర్వులను పరిశీలించాల్సిన బాధ్యత తహసీల్దార్ ఉంటుంది. కానీ ఈ కేసులో లాక్ తీసివేయడం ద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేసినట్లవుతుందని న్యాయ నిపుణులు ఎహచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాచుమర్రి గ్రామంలోని సర్వేనంబర్ 237లో జరుగుతున్న ఈ గందరగోళంపై విచారణ జరపాలి. కోర్టు తుది తీర్పు వచ్చేవరకు రికార్డుల్లో ఎలాంటి మార్పులు జరగకుడా చూడాల్సిన బాధ్యత కలెక్టర్‌పై ఉంది. అక్రమ రిజిస్ట్రేషన్ల వైపు అడుగులు పడకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ సర్వేనంబర్‌పై ఇప్పటికే ఇరువర్గాలపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఓవర్గం వారితో డబ్బులు లంచం తీసుకుని లాక్ ఓపెన్ చేసినట్లు తెలిసింది. కావునా ఉన్నతాధికారులు స్పందించి లంచం తీసుకుని లాక్ ఓపెన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## పెద్దకడబూలో పారిశుద్ధ్య పనులు ..!

**: సొంత నిధులతో పనులు చేపట్టిన టిడిపి నేత మీసేవ ఆంజనేయులు**



**పెద్దకడబూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు లో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి , టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పెద్దకడబూరులో బస్టాండ్ దగ్గర నుండి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు కు ఇరువైపులా పూడిక తీత పనులు టిడిపి నేత సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు సొంత నిధులతో సోమవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రైనేజీలు చెత్త చెదారంతో పూడిక నిండిపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు అధికార ప్రతినిధి నరవ రామాకాంత రెడ్డి గ్రామం అంత డ్రైనేజిల లో నిండిన పూడికను తొలగించాలని ఆదేశించడంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు సర్పంచులు పదవి కాలం పూర్తి కావడంతో ప్రజా సమస్యల పై పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు ప్రధాన రోడ్డు ఇరువైపులా నిండిపోయిన డ్రైనేజీలను శుభ్రపరచడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## రామదుర్గంలో టిడిపిని వీడి 30 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరిక..



**చిప్పగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** చిప్పగిరి మండల పరిధిలోని రామదుర్గం గ్రామంలో సోమవారం సాయంత్రం టిడిపి పార్టీని వీడి 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సమక్షంలో గ్రామానికి చెందిన మాజీ మిలిటరీ ( సైనికుడు)గోవిందప్పతో పాటు మరో 29 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ కండువా కప్పుకున్నారు. వీరికి ఎమ్మెల్యే విరుపాక్షి పార్టీ కండువాలు వేసి సాధ్వార గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నిరంకుశ పాలన నిర్లక్ష్యపు పాలన జరుగు తుందన్నారు. ఎన్నికలలో అమలు చేయలేని మోసపూరితమైన అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ దోచుకో దాచుకో అన్నట్లుగా పాలన సాగిస్తూరన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చండని అడిగిన వారిపై తప్పుడు కేసులు పెడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తూ దౌర్జన్య కాండ సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు చూసి విసుగుచెంది నియోజకవర్గంలో చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామంలో ఎన్నో ఏళ్లగా టిడిపిలో ఉంటూ ఇప్పుడు ప్రభుత్వం తమను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉన్నందున దాదాపుగా 30 కుటుంబాలు వైయస్ఆర్సీపీ పార్టీలో ఎమ్మెల్యే వీరుపాక్షి,స్థానిక వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వీర విక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేరినట్లు వారు వివరించారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..

**: కే.జగన్నాథం..**



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 29వ వార్డు పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం, దంబోళం శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 52 వార్డులు ఉన్నాయని ఈ 52 వార్డుల కార్పొరేటర్లు వారి వారి సొంత ప్రయోజనాలు మరియు ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏ ఒక్క కార్పొరేటర్ ప్రజల కోసం గాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గాని ఏ ఒక్కరోజు మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో మాట్లాడినటువంటి దాఖలాలు లేవని నేడు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలిలో వినిపించాలి అంటే కచ్చితంగా కమ్యూనిస్టులు అవసరమని కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించడం ద్వారా పేద ప్రజల గొంతుగా నిలుస్తారని అలాగే మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కారం చేస్తూ వందల మందికి పట్టాలు ఇప్పించిన చరిత్ర మన పార్టీకి ఉన్నదని నిత్యం పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చెందే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి లో గొంతు వినిపించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని దాంట్లో భాగంగానే ఎప్పుడు ఎన్నికలు జరిగినా కమ్యూనిస్టులు పోటీ చేసిన ప్రతి వార్డుల లో పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాధవి నూర్జహాన్ గిడ్డయ్య ఆచారి సి రాముడు మధు ఇబ్రహీం మరియమ్మ భీమేశ్వరి మల్లేశ్వరి ఆచారి గౌస్ మసీద్ ముదలవారు పాల్గొన్నారు

## మనోజును హత్య చేసిన హంతకులను శిక్షించాలి..

**: ముద్దాయిలపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలి... : మనోజ్ కుటుంబానికి న్యాయం జరగాలి..**



**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ భారీ నిరసన.... అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం... ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీకాంతయ్య ఆధ్వర్యంలో... కర్నూల్ కలెక్టరేట్ భారీగా తరలివచ్చిన వడ్డెర్లు.... ఇటీవల ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో. వడ్డే ఈదుగోటీ మనోజ్ కుమార్ ను.. అదే గ్రామానికి చెందిన ఎరుకలు వంశీ.. వారి తల్లిదండ్రులు బంధువులు కలిసి అతి కిరాతకంగా కత్తులతో పొడిచి ఈనెల 23వ తేదీ రాత్రి చంపి వేశారు... హత్యకు నిరసనగా ముద్దాయిలను పోలీసులు కఠినంగా శిక్షించాలని.. వారిపై రౌడీ సీట్స్ ఓపెన్ చేయాలని.. జిల్లా బహిష్కరణ చేయాలని... వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టమయిందని రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య తెలిపారు.. నంద్యాల జిల్లా కర్నూలు జిల్లా నుంచి కాకుండా రాష్ట్ర జాతీయ నాయకులు హాజరయ్యారు.. జాతీయ నాయకులు మల్లె కృష్ణ. శిల్పి సుబ్బరాయుడు.. కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్బండ రవి.. నంద్యాల జిల్లా అధ్యక్షుడు గోగుల చక్రధర్..నంద్యాల జిల్లా కన్వీనర్ పలుకూరువ ల్లెపు శంకర్.. వడ్డెర సంఘం నాయకులు బత్తుల ఎల్ల శివుడు చెల్లా వెంకటేశ్వర్లు. కుంచపు రామకృష్ణ. గుంజ వెంకటస్వామి. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన ఈదుగోటి మహేష్ వెంకటేష్... డోన్ నాగరాజ్. బాల నరసింహులు. మృతుని భార్య వెంకటేశ్వరి.. మృతుని తల్లి లలితమ్మ చింతలపల్లి లక్ష్మీకాంత్. గోగుల అయ్యన్న..జానకి రాముడు. బత్తుల మల్లేశ్వరి. ఈడిగోటీ తిరుపతయ్య.. వెల్దుర్తి షాకీర్.. వెల్దుర్తి సునీల్... మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా స్వర్ణలత బాధ్యతలు స్వీకారం



**కౌతాళం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కౌతాళం మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవోగా స్వర్ణలత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి, పంచాయతీ సెక్రటరీలు శాలువా, పూలమాలలతో స్వర్ణలతను ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని ఆమె తెలిపారు. అదే సమయంలో, ఇంతకుముందు ఇన్చార్జ్ ఎంపీడీవోగా పనిచేసిన ఈ. పి.గోపాల్ బదిలీపై వెళ్లడంతో ఆయనకు కూడా సిబ్బంది శాలువా, పూలమాలలతో వీడ్కోలు సత్కారం నిర్వహించారు. ఆయన సేవలను సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పడమర ప్రాతకోటలో కలుషితమైన నీటితో మైనార్టీకాలనీవాసులు ఇక్కట్లు



**పగిద్యాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ప్రజలకు తాగునీటి వసతి కల్పించేందుకు కోట్లాధిరూయాలు వెచ్చించి సమ్మర్‌స్టోరేజి ట్యాంకు, ఓవర్‌హెడ ట్యాంకులు, జిఎల్ఎస్ఆర్ ట్యాంకు, మినీవాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టారు. కొళ్ళాయి కన్షెన్ ద్వారా కాలనీలకు నీటిసరఫరాచేపట్టడం జరిగింది. అయితే వాటి నిర్వాహణ లోపంవల్ల కారణంగా ప్రజలకు సక్రమంగా మంచినీటి వసతి కల్పించ లేకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. అందుకు నిదర్శనం పడమర ప్రాతకోట మైనార్టీకాలనీ, పడమర ప్రాతకోటలో ఓవర్‌హెడ్ ఓవర్‌హెడ్ ట్యాంకు, జిఎల్ఎస్ ట్యాంకు, ప్రత్యేకంగా బోర్ ద్వారా విద్యుత్ మోటర్ ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా నీటిని సరఫరాచేస్తున్నారు. అయితే మైనార్టీకాలనీలో మాత్రం నీటిసమస్య నెలకొంది. పగిద్యాల మండలంలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధజలా లను సరఫరాచేసేందుకు లక్ష్మాపురం సమ్మర్‌స్టోరేజి ట్యాంకును నాటి ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలుగుదేశం హయాంలో నిర్మాణం చేపట్టడం జరిగింది. సమ్మర్‌స్టోరేజ్‌ట్యాంకు నుండి పైపులైన్ ద్వారా పడమర ప్రాతకోటలోని ఓవర్‌హెడ్‌ట్యాంకు నింపి కొళ్ళాయిల ద్వారా నీటివసతి కల్పించడం జరుగుతూవచ్చింది. అదేవిధంగా కెసికెనాల్ సమీపంలో బోర్‌వేయించి పైపులైన్ ద్వారా నీటిని సరఫరాచేస్తున్నారు. అయితే కొళ్ళాయి కనెక్షన్‌కు, మామూలుగా పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న నేపథ్యంలో నీరు కలుషితం కావడంతో మైనార్టీ కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. నీటిని సరఫరా చేసేవిషయంలో కూడాను సమయ పాలన పాటించడంలేదనీ తమ ఇష్టారాజ్యాంగా నీటిని సరఫరా చేస్తున్నారనీ కాలనీవాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నీటినిసరఫరాచేసేవిషయంలో కూడాను వివాదాలు తలెత్తుతున్నాయనీ కాలనీవాసులు తెలిపారు. తాగునీటికోసం సుదూరం వెళ్లితెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందనీ, నీటిసమస్యతో సతమతమై పోతున్నామనీ తెలిపారు. కావున మైనార్టీ కాలనీ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని నీటిని పరీక్షలు చేయించి మంచి నీటిని సరఫరా చేయాలనీ కాలనీవాసులు పేర్కొంటున్నారు. అదేవిధంగా తాగునీటి సమస్యను మానవతాదృక్పథంతో ఆలోచించి సమస్యను పరిష్కరించాలనీ మైనార్టీకాలనీవాసులు సంబంధిత అధికారులను కోరతున్నారు.

## పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు రండి



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** పాండురంగస్వామి బ్రహ్మోత్సలను విజయవంతము చేయించాలని డియస్‌పి శ్రీనివాసరావును అలయకమిటి చైర్మన్,గుండయ్య, వైస్ చైర్మన్ లక్ష్మినాగేంద్రబాబు కోరారుసోమవారము నుండి మే 7వ తేది వరకు కోవెలకుంట్ల పట్టణంలోని వెలసిన శ్రీపాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు అందులో బాగంగా అనుమతి మంజూరు చేయించాలని ఆళ్లగడ్డ డియస్‌పి శ్రీనివాసరావును కమిటి సభ్యులు కోరారు.

## కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోండి

– ఏఓ జిలానీబాషా



**హొలహర్వి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ జిలానీబాషా అన్నారు. సోమవారం మండలంలోని కొక్కరచేడు, చింతకుంట గ్రామాల్లో కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు గుర్తింపుకార్డులు జారీ చేస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం ఆయా గ్రామాల్లో రైతుసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గుర్తింపు కార్డులు ఉన్న కౌలు రైతులకు రుణాలు, సబ్సిడీ రుణాలు తదితర సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల్లో విజేత నల్లగుండ్ల వృషబాలు



**క్రిష్ణగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ ఆరాధన ఉత్సవాల సందర్భంగా సోమవారం రోజు నిర్వహించిన పాలపండ్ల ఎద్దుల విభాగంలో నిర్వహించిన పోటీల్లో తుగ్గలి మండలం నల్లగుండ్ల గ్రామానికి చెందిన కేశినేని రవి ఎద్దు లు 3900 మీటర్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి. అలాగే రెండవస్థానంలో మార్కాపు రం జిల్లా ఆకీవీడు గ్రామానికి చెందిన బచ్చిగారి విజయలక్ష్మినాయుడు ఎద్దులు నిలిచాయి మూడవస్థానంలో ప్యాపిలి మండలం వెంగళాంపల్లి గ్రామానికి చెందిన దర్శిత్, అనంతపురం నకు చెందిన ఓబులేశు ఎద్దులు ఉమ్మడిగా గెలిచాయి. నాలుగవస్థానంలో తొండపాడు గ్రామానికి చెందిన దాసరి ఓమండ్‌మార్, అప్పెచెర్ల గ్రామానికి చెందిన హుసేన్‌బాషా ఎద్దులు ఉమ్మడిగా గెలిచాయి.ఐదవస్థానంలో పూడిచెర్ల గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడి ఎద్దులు నిలిచాయి.ఆరవస్థానంలో ఏ క్లాస్‌పురం కుమ్మరి దస్తగిరి ఎద్దులు నిలిచాయి. ఏడవస్థానంలో కంచుపాడు గ్రామానికి చెందిన వల్లెమాను అంజిరెడ్డి ఎద్దులు నిలిచాయి.వీరికి బహుమతులు రూ30వేలు, 20వేలు, 10వేలు, 5వేలు, 3వేలు, 2వేలను దాతులు, ఉత్సవ కమీ టీసభ్యులు గుమ్మకొండ వెంకటేశు,చింతకాయల వెంకటేశు, బోయసుధాకర్, బూడిద ప్రసాదు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశు తదితరులు గెలిచిన ఎద్దుల యజమానులకు అందజేశారు.

## వ్యవసాయ కూలీలకు స్వల్పగాయాలు



**మహానంది, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** జీవనోపాధికై వెళ్తున్న వ్యవసాయ కూలీలు స్వల్పగాయాలకు గురైనట్లు తెలిపారు. సోమవారం గాజులపల్లె గ్రామానికి చెందిన దాదాపు 20 మంది గిద్దలూరు సమీపంలోని దిగువమెట్ట వద్ద పసుపు ఏరుకునేందుకు వాహనంలో వెళ్తుండగా నల్లమల అటవీప్రాంతంలోని చింతమాను మలుపు వద్ద వాహనం వాలినట్లు కావడంతో భయాందోళనకు గురైన కొంతమంది కూలీలు కిందకు దూకడంతో గాయాలపాలయ్యారు. దీంతో రోడ్డు సెఫ్టీ పోలీసులు 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆదోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** బళ్లారి బీఐటీఎం కాలేజీ నిర్వహించిన ప్రతిష్టాత్మక దిశా అభివృద్ధి 2026 మేనేజ్‌మెంట్ ఈవెంట్‌లో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన బీబీఏ విద్యార్థులు విశిష్ట ప్రతిభ చాటారు. బిజ్ టీం బిల్డింగ్ యాక్టివిటీస్ పోటీలో మొదటి బహుమతి సాధించారు. ఈ పోటీలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన జట్లు పాల్గొనగా, మా జట్టు సమన్వయం, నాయకత్వ లక్షణాలు, వ్యూహాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుందని కళాశాల కరస్పాండెంట్ దైవాధీంరెడ్డి, ప్రిన్సిపాల్ డా.జి.చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఈ విజయం సాధించడంలో కాలేజీ యాజమాన్యం, అధ్యాపకుల మార్గదర్శకత్వం ముఖ్య పాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి హెచ్.ఎం.విశ్వనాథయ్య తదితరుల ఉపాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి కళ్యాణోత్సవం



**గడివేముల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన గల శ్రీ దుర్గా భోగేశ్వరంలో శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా లోకకళ్యాణం కోరుతూ జరిగిన కళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీవార్లకు చందనోత్సవం, రుద్రహోమం, దూపదీప నైవేద్యాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీడీపీ ఇన్‌చార్జికి వినతి



**మంత్రాలయం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** 104 సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కొండయ్య, రామయ్య, వీరేష్ కోరారు. సోమవారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ప్రజా సంజీవినిగా పేరు తెచ్చుకున్న 104 వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగులుగా వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. అరబిందో కంపెనీ నుంచి రావాల్సిన బకాయిలు గ్రాట్యూటీ డబ్బులు విషయంలో అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి అరబిందో నుంచి రావాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరారు. ఐదు సంవత్సరాలు పూర్తి అయిన ఆటోమేటిగ్‌గా డ్రైవర్‌కి స్లాబ్ అమలు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కనీస వేతనం రూ.18,500 పెంచాలని కోరారు. ప్రతి డివిజన్‌కు ఒక బఫర్ సిబ్బంది నియామకం చేపట్టాలని కోరారు. క్యాజువల్ లీవ్‌లను ఇవ్వాలన్నారు. స్పందించిన టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఈ విషయాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీఓఏపై చర్యలు తీసుకోవాలని వినతి



**దేవనకొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** మండలంలోని నేలతలమరి గ్రామానికి చెందిన వీఓఏ ఈశ్వరి మాబుసుభాని గ్రూపుకు సంబంధించిన కొంత పొదుపు మొత్తాన్ని జమ చేయకుండా దుర్వినియోగం చేసిందని, వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని మాబుసుభానీ గ్రూపు సభ్యులు వెలుగు ఏపీఎం లక్ష్మమ్మకు విన్నవించారు. ఈ మేరకు సోమవారం వెలుగు సీసీకి వినతి పత్రం అందించారు. మాబుసుభానీ గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మా గ్రూపు బ్యాంకు ఖాతాలను పరిశీలించగా, ఆరు నెలలకు సంబంధించిన మొత్తం జమ కాలేదని తెలిసిందన్నారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యురాలైన వీఓఏపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్పందించిన ఏపీఎం లక్ష్మమ్మ మాట్లాడుతూ త్వరలో గ్రామసభ నిర్వహించి, నిధుల దుర్వినియోగం అయ్యాయా లేదానన్న దానిపై విచారణ చేపడతామన్నారు. ఒకవేళ దుర్వినియోగమైతే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## స్మార్ట్‌ఫోన్‌లను సద్వినియోగం చేసుకోవాలి



**దేవనకొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** పొదుపు సంఘాల రుణాల పంపిణీ, రికవరీ, నిర్వహణలో వీఓఏలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్‌లను అందించిందని మండల వెలుగు ఏపీఎం మాదుల లక్ష్మమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వీఓఏలకు స్మార్ట్‌ఫోన్‌లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పొదుపు మహిళల సంఘాల నిర్వహణ సక్రమంగా నిర్వహించుకోవడం, బ్యాంకు లింకేజీల రికవరీ చెల్లింపుల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. మండలంలో మొత్తం 48 మంది వీఓఏ లకు స్మార్ట్‌ఫోన్‌లను అందించడం జరిగిందన్నారు.సీసీ స్వామన్న,వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

## ఎరువులు, పెస్టిసైడ్స్ సీడ్స్ దుఖాణాలు బంద్



**కోడుమూరు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఎరువుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం కోడుమూరు పట్టణంలోని ఎరువులు, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల దుఖాణాలు బంద్ పాటించాయి. లింకు ప్రొడక్ట్సు లేకుండా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయి అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు నేడు అంతటా ఉన్న ఎరువుల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దుఖాణాలను మూయించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వజిత్ ట్రేడర్స్ దగ్గర అరగంట సేపు ఎరువుల డీలర్ల సంఘం ప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తూ పాలకవర్గాల పనితీరును వ్యతిరేకితిస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసననుద్దేశించి రాష్ట్ర ఎరువులు, పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ నాయకులు కె.పరమేశ్వరరెడ్డి మాట్లాడారు. ఎరువుల విక్రయాలకు ఇతర కంపెనీలకు చెందిన ప్రొడక్ట్సను లింక్ చేయడం ద్వారా డీలర్లతో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ విధానాలను రద్దు చేయాలని ఇప్పటికే అనేక సార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయినట్లు వివరించారు. వీటితో పాటు ఆయన పలు డిమాండ్లతో కూడిన ఇబ్బందులపై కూడా నిరసన కార్యక్రమంలో లేవనెత్తారు. ఎరువులు మరియు విత్తనాల లైసెన్స్‌లను ఐదు సంవత్సరాల పాటు,పురుగుల మందులు లైసెన్స్‌లను జీవిత కాలం వరకు చెల్లుబాటు ఉన్నప్పటికీ ప్రతి ఏటా కంపెనీ ప్రధాన ధృవీకరణ పత్రం సమర్పించే నిబంధనను తొలగించాలని ఉండాలని డిమాండ్ చేశారు. అంతే గాక విచారణ సమయంలో జరిగే లోపాల వల్ల తీసుకునే చర్యల వల్ల కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. చిన్నపాటి సమస్యల కారణంగా వ్యవసాయ అధికారులు తమ లైసెన్స్‌లను నిలిపివేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వీటికి 21 రోజుల్లోనే తిరిగి లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అదే విధంగా పలు డిమాండ్లపై నిరసనలో గళం విప్పారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వీటిపై జాప్యం చేస్తే తమ ఉద్యమాన్ని రాబేయే ఖరీఫ్‌లో మరింత ఉధృతం చేస్తామని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎరువులు, పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు పట్నం సుధాకరయ్యశెట్టి, తులస్సీ రెడ్డి, స్వప్నకెమికల్స్ సుధాకర్, సురేష్, చెన్నప్ప వెంకటేశ్వరరెడ్డి, వెన్నెల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన సమస్యలను పరిష్కరించండి



**కోడుమూరు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో తీవ్రతరమైన ఇంధన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక సిపిఎం నాయకులు తాహశీల్దార్ నాగరాజుకు వినతి ప్రతంను అందజేశారు. అనంతరం సిపిఐ నాయకులు గఫూర్‌మియ్యా,జీపి వీరన్నలు మాట్లాడుతూ పట్టణంలో గత వారం రోజుల నుంచి పట్టణంలో ఉన్న అన్ని పెట్రోల్,డిజిల్ బంకులల్లో ఇంధనం లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఇంధన సమస్యలు ల్లేకుండా చేయాలని తాహశీల్దార్‌ను విన్నవించారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని అయా గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించినట్లు మండల వ్యసాయాధికారి కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రవజీవామృతం, ఘనజీవామృతం, కషాయాలు ద్రావణాలు తయారు చేసుకునే విధనాన్ని క్లుప్తంగా వివరించారు. బయోఇన్పుట్ రిసోర్సెస్ సెంటర్ అన్ని రకాల కషాయాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ విదానంలో పిఎండిఎస్ అనే విన్నూత పద్దతిని అభివృద్ది చేయడం జరిగిందన్నారు. పిడిఎంఎస్ అంటే తొలకరి చినుకులకు ముందుగానే 20 నుండి 30 రకాల విత్తనాలను(చిరుదాన్యాలు,తృణధాన్యాలు, పప్పు దినుసులు,నూనె గింజలు,పచ్చిరొట్టె ఎరువులు, మసాలా దినుసులు, ఆకుకూరలు,కూరగాయల విత్తనాలు) విత్తన గుళికలుగా తయారు చేసి, పొలంలో విత్తుకొని అచ్చాదనంతో భూమిని కప్పి ఉంచాలన్నారు. ఇలా చేయడం వల్ల విత్తనాలు సజీవంగా ఉండి, 10ఎంఎం వర్షపాతం వచ్చిన వెంటనే మొలిచే అవకాశం ఉంటుందన్నారు. ఇది భూమిని సజీవంగా ఉంచి, సూక్ష్మజీవుల వృద్దికి తొడ్పడడమే కాకుండా కలుపు,పురుగులు, తెగుళ్లను నివారిస్తుందనా న్నరు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ డివిజన్ ఇంచార్జ్ అయ్యస్వామి, గ్రామస్థాయి వ్యవసాయ సహాకులు, హార్టికల్చర్ సహాయకులు విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయం ముట్టడి

**పత్తికొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** పెట్రోల్, డీజిల్ సమస్యలను పరిష్కారించడంలో పత్తికొండ ఆర్డీఓ మధుసూధన్‌రెడ్డి నిర్లక్ష్యం సమాధానం ఇవ్వండతో ఏ.ఐ.వై.ఎఫ్. ఆధ్వర్యంలో అర్డీవో కార్యాలయాన్ని ధిగ్భంధం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ హనుమేష్, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, ఎంపిటీసీ ఈరన్న, ఏఐటియుసి నెట్టెకంతయ్య ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పెట్రోలు, డీజిల్ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, నో స్టాక్ బోర్డు పెట్టారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని దీంతో ఆపీసు ను ముట్టడించామని వారు తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే సమస్యను తీర్చాలని వారు కోరారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాత విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్ వాస్తవ్యులు ఈశ్వర్ ప్రకాశ్ అనుదాత రూ.1,25,000/-ల విరాళంగా పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## మద్దికెరలో పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారుల తిప్పలు

– వాహనదారుల ఇబ్బందులు



**మద్దికెర, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో మొత్తం మూడు పెట్రోల్ బంకులు ఉండగా, కేవలం ఒక పెట్రోల్ బంకులోనే పెట్రోల్, డీజిల్ లభిస్తుంది. దీంతో వాహనదారులు వరుసలో నిలబడి మరియు పెట్రోల్ వేయించుకోవడానికి సిద్ధపడ్డారు. అనంతపురం జిల్లా గుంతకల్ నుంచి కూడా భారీ వాహనాలు రావడంతో ఇక్కడ డిమాండ్ మరింతగా పెరిగిందని పెట్రోల్ బంకు యజమాని విజయ్ తెలిపారు.

## ఏపీ ప్రీమియర్ లీగ్‌లో మద్దికెర ప్రమోద్ ప్రభంజనం




**మద్దికెర, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన ప్రభాకర్, మేరీ ఏకైక కుమారుడు ప్రమోద్‌కుమార్ క్రికెట్‌పై ఇష్టంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేసి వివిధ స్థాయిల్లో ఎంపిక కావడం జరిగింది. అయితే ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రీమియర్ లీగ్‌లో ప్రమోద్‌కుమార్‌ను ఎంపిక చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున పోటీలో నిలిచిన సింహాద్రి వైజాగ్ లైన్స్ తరపున రూ.30 వేలకు కొనుగోలు చేసి ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామమైన మద్దికెర నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో కాలనీవాసులు, గ్రామవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## గోసేవ కోసం కేంద్రం చట్టం చేయాలి



**నందికొట్కూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** భారతదేశం అంతట గోసేవ సమానంగా జరిగేలా కేంద్ర ప్రభుత్వం చట్టం తేవాలని గో సంరక్షణ దారులు డిమాండ చేశారు. సోమవారం కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు తహాసిల్దార్ బి.శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఆవుకు జాతి తల్లి, జాతీయ దేవ,జాతీయ ఆరాధన, జాతీయ వారసత్వం లేదా జాతీయ ఫౌండేషన్ అనే గౌరవనీయ హోదాను ఇవ్వాలని, భారతదేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలి, రసాయన వ్యవసాయాన్ని నియంత్రించడం ద్వారా ఆవు ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలి, ఆయుర్వేద ఆసుపత్రులలో పంచగవ్య మందులను ఉచితంగా పంపిణి చేయాలి, ప్రభుత్వ నియంత్రణలో నడిచే దేవాలయాలలో నైవేద్యం, హారతి, పూజ మరియు ప్రసాదాలలో ఆవు పాలు, పెరుగు, నెయ్యి తప్పని సరిగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలి, అన్ని రాష్ట్రాలలో నిరుపేద పశువుల కోసం నిర్వహించబడే గోశాలలకు ప్రత్యేక గ్రాంట్లు కేటాయించాలి దీంతో పశువులకు సరైన సేవలు అందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలువాల బాలయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, జి.బాస్కర్‌రెడ్డి, వీరబొమ్మ శ్రీనువాసులు, దేశెట్టి శ్రీనువాసులు, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## సబ్‌జైల్ ను అకస్మిక తనిఖీ




**నందికొట్కూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** స్థానిక సబ్‌జైల్ (ఉపకారాగారం)ను న్యాయ సేవాధికార సంస్థల సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వెంకటశేషాద్రి, నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జిమాట్లాడుతు ముద్దాయిల యొక్క కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేక న్యాయవాదిని నియమించుకోలేని ముద్దాయిలకు ఉచితంగా న్యాయ వాదిని ఏర్పాటు చేస్తామన్నారు. 70 ఏళ్ల పైబడి ఎవరైనా ముద్దాయిలు ఉన్నారా అని ఆరా తీశారు. అనంతరం జైల్లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు.ఎయిడ్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సేవలగురించి మరియు న్యాయ సలహాలు పొందవచ్చని తెలిపారు. జైలు పరిసరాలను, బోజన వసతులు, వైద్య సదుపాయాల గురించి ఇన్‌చార్జ్ జైల్ సూపరిండెంట్ శ్రీనువాసులును అడిగి తెలుసుకున్నారు. ప్యానల్ న్యాయవాది ఎస్.మద్దయ్య, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## I నుండి కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరాలు



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మే నెల నవ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు 25వ సంవత్సర కళాసాధన పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కళారాధన 2006 అధ్యక్ష కార్యదర్శిలు డాక్టర్.మధుసూధన్‌రావు, డాక్టర్. రవికృష్ణ తెలిపారు. కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు, క్రీడల వేసవి శిక్షణ శిబిరం నంద్యాల కే.ఎన్.మున్సిపల్ స్కూల్ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. శాస్త్రీయ నృత్యం, ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, వాద్య సంగీతంలో గిటార్, కీబోర్డ్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేకనం, చక్కటి చేతివ్రాత, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్యపఠనం, శ్లోకాలు,కవితా గానం,రచన, చదరంగం,కరాటే, టైక్వాండో . వ్యక్తిత్వవికాసం వంటి అంశాలలో 25 మంది కోచ్‌లతో శిక్షణా శిబిరాఉల నిర్వహించబడుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8142962974. 79896277660, 6300715927 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని వారు తెలిపారు.

## ఆంధ్ర రైతులకు సాగు, తాగునీటిని అందించడమే లక్ష్యం

– తుంగభద్ర ప్రాజెక్టులో 33 కొత్త గేట్ల అమరిక విజయవంతం

– టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్



**హొళగుంద, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యవసాయ, తాగునీటి అవసరాలకు ప్రధాన ఆధారంగా నిలిచిన తుంగభద్ర డ్యాం ప్రాజెక్టులో కీలక అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, ఆంధ్ర రైతులకు సాగు, ప్రజలకు తాగునీటిని అందించడమే లక్ష్యమని జననేత, టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 ఆగస్టు 11న సంభవించిన భారీ వరదల కారణంగా ప్రాజెక్టులోని 19వ నంబర్ గేటు కొట్టుకుపోవడంతో రాష్ట్రాలో ఆందోళనకు గురి చేసిందన్నారు. వరద ప్రవాహం తీవ్రంగా ఉండడంతో ప్రాజెక్టు భద్రతపై అనేక సందేహాలు వ్యక్తమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి అత్యవసర చర్యలు చేపట్టిందన్నారు. సాంకేతిక బృందాల సహకారంతో ఇంజనీరింగ్ నిపుణులు స్టాప్ లాగ్ గేటును అమర్చడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 12.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబడుతుందన్నారు. భారీ వరదల వల్ల దెబ్బతిన్న గేట్ల స్థానంలో 33 కొత్త గేట్లను అమర్చడం ద్వారా ప్రాజెక్టుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చిందన్నారు. తుంగభద్ర ప్రాజెక్టులో చేపట్టిన ఈ పనులు రెండు రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయరంగ ప్రగతికి ప్రజల సంక్షేమానికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

## సీఎంకు బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం పట్ల హర్షం



**హొళగుంద, ఏప్రిల్ 27, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు దక్కడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ కమిటీ సభ్యులు జి.సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు చేపట్టిన విధానపరమైన సంస్కరణలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బలమైన పునాదులు వేసాయన్నారు. పరిశ్రమల ప్రోత్సాహం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టించడం, పారదర్శక పాలన వంటి అంశాల్లో సీఎం చూపిన దూరదృష్టి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, ఐటీ మరియు మౌలిక వసతుల రంగాల్లో చేపట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. సీఎం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

04 page 28_04 page 28.qxd 27-04-2026 PM 10:40 Page 1



# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు



**నంద్యాల ,ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో సోమవారము ఉదయముఎ జిల్లా కలెక్టరు రాజకుమారి యస్పి సునల్ షేరాన్ పెట్రోలు బంకులను అకస్మికంగా తనికీలు చేపట్టారు. అక్కడ ఉన్న స్టాకును పరిశీలించారు. అలాగే వాహనందారులకు సంబందించిన క్యాన్‌లను చూసి ఎవరికి క్యాలకు నింపరాదని అదేశించారు. పానిక్ బియింగ్ వద్దు అవసరానిక మాత్రమే ఇందనము వినయోగించాలన్నారు. కూపన్ బంకులపై అకస్మిక తనికీలు ఇందనం బ్లాక్ మార్కెటింగ్ కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నంద్యాల జిల్లాఓ పెట్రోలు డీజల్ సరఫరా పరిస్థిలు పూర్తిగా నియంత్రనలో ఉన్నాయని వారు స్పష్మటు చేశారు. పట్టణంలోని ఐఓసిఎల్,బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, వంటి బంకులను తనికీలు చేశారు. ఇందర కొఒరత లేదిన ఎవరు అందోలన చెందవద్దని తెలిపారు. సరఫరా వ్యవస్తను నిరంతరము పర్యవేక్షిస్తూ అవసరానికి అనుగుణంగా అన్ని పెట్రోలు బంకులకు పరిపడి ఇందనము అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోసరఫరా సజావుగా కొనసాగతున్నందున వహనదారులు ఎలాటంఇ ఇబ్బందులు ఎదుర్కొరని కలెక్టరు తెలిపారు.జిల్లాఓమొత్తం223 పెట్రె బంకులు పని చేస్తుండగా వాఇలో 33 రియన్స 2 జియో బంకుఉలు ఉండగా మిగిలిన ఐఓసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, వంటి ప్రభుత్వం రంగ సంస్తల అద్వర్యంలో కొనసాగుతున్నాయనిఅనిక్న బంకులకు సరిపడి పెట్రోలు డీజలన నిల్వలు ఉన్నాయని కలెక్టరు దృవీకరించారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం సమయంలో తాత్కాలికంగా డీజల్ నిల్వలు తగ్గిన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే అయిల్ కంపెనీలు సేల్స్ అదికారులతో సమన్వయంచేసి సరఫరా సాయంత్రము 5గంటల కల్లా అన్ని బంకుల్లో సరఫరా సాదారణ స్థితికి తీసుకువస్తామని కలెక్టరు భరోసా ఇచ్చారు.

# నాకు పర్యవేక్షకులంతా జీతాభత్యాలు చెల్లించాలని లేఖ..!

**: తెర వెనుక వైసిపి నాయకులు చక్రం తిప్పిరా...?**

**: గడువు ముగిసినా ఏపిఆర్‌ఓ..నా మజాకా...!**

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్27,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో నాకు పర్యవేక్షకులంతా జీతాభత్యాలు చెల్లించాలి..? నేనేమైన తక్కువా అన్నంతలా లేఖను సందించాడు గడువు ముగిసిన అవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ.ఈ లేఖను చూసిన ఉద్యోగులు ఏపిఆర్‌ఓ నా...మజాకా అన్న చర్చ క్షేత్ర ఉద్యోగుల్లో విమర్శనా స్త్రలు ఊపందుకున్నాయి.అయ్యావారు అసలు తీరు దేవస్థానం ఉద్యోగులు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.అసలు విధులను మరచి పై...పై స్వలాభా పనులు చేసారన్న ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి.తెర వెనుక వైసిపి నాయకులతో టచ్చులో ఉంటూ ప్రస్తుతం ఉద్యోగం కొనసాగింపుకు చక్రం తిప్పుతున్నాడని క్షేత్రంలో వైరల్‌గా మారింది.అయ్యావారి అవుట్ సోర్సింగ్ ఉద్యోగ గడువు ముగియకముందే దేవస్థానం రెగ్యూలర్ ఉద్యోగి స్థానంలో ఉండే పర్యవేక్షకులంతా జీతభత్యం చెల్లించాలని గత ఏడాది 5వ నెలలో దేవస్థానంలో లేఖ ను అందజేసారు.అదే విధంగా దేవదాయశాఖ కమీషనర్ కార్యలయంలో కూడా చక్రం తిప్పి తిరగి క్షేత్ర పాలనాధికారి వారికి కూడా లేఖను వచ్చే విధంగా పావులు కదిపాడు.రెండు ఎళ్ల కాలపరిమితితో ఉద్యోగంలో చేరినానని మరిచాడో ఎమో సుమా..? ఎకంగా రెగ్యూలర్ ఉద్యోగి స్థాయిలో తనకు ప్రాధాన్యత కల్పించమనటం ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈ లేఖను సమర్పించడంలో ఇందుకు తేర వేనుక సూత్రదారులేవరు..? పాత్రదారు లేవరు..? అసలు ఈ సలహా,సూచనలు చేసింది ఎవరు..?అన్నది ఉద్యోగుల్లో అంతర్మధనం రగులుకుంది.గడువు ముగిసిన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి క్షేత్రపాలనాధికారికే పాచీక వేయడంతో అక్కడ అటలు సాగకపోవడంతో.. తిరిగి మరల దేవస్థానం పాలకమండలి దాకా సాగిందని విశ్వసనీయ సమాచారం.ఆవుట్‌సోరి ్సంగ్ ఉద్యోగంను కైవసం చేసుకోవాడానికి వైసిపి పెద్దల సహాకారం తీసుకోని అధికారులను నయనా..? భయనా..? పైరవీలే కాకా రకరకలా జిమ్మిక్కులు చేసి చెయి చిక్కించుకున్నాడన్న ఆరోపణలు వేల్లువేత్తుతున్నాయి.ఇన్ని ఎత్తులు వేసి ఉద్యోగం పొందిన వక్తి దేవస్థానంకు సేవలు అందించేందుకు అవసరమా...?అన్న ప్రశ్నలు కూడా ఊపందుకునా ్నయి.దేవస్థానం క్షేత్రపాలనాధికారివారు,దేవస్థానం పాలక మండలి వారు ఈ ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగి నియాకంపై రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే కొన్నైన వాస ్తవాలు వెలుగు చూస్తాయని పలువురు ఉద్యోగులు మాట్లాడుకోవడం గమనార్హం.పాలక మండలి నిర్ణయాలు కూడా పారదర ్శకంగా ఉంటే అడ్డదారులో ్ల జిమ్మిక్కులు చేసే వారికి చెంపపెట్టులాంటిదిగా ఉంటుందని క్షేత్ర ఉద్యోగులు కొరుతున్నారు.

# పారిశుద్ధ్య పనులను సమన్వయంతో చేపట్టండి

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం ఆయన రైల్వేస్టేషన్ రోడ్డు, రాజ్ విహార్, సీ క్యాంపు, లక్ష్మీనగర్, ఏ క్యాంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనునలు అకస్మికంగా తనిఖీచేశారు. 5వ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది హాజరును పరిశీలించారు. కార్మికులు తప్పనిసరిగా 5.30 గంటల కల్లా విధుల్లో హాజరుకావాలని యూనిఫాం ధరించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు పరసర్పర సమన్వయంతో పనిచేయాలని అవసరమైన సందర్బాల్లో ఇతర డివిజన్ల సిబ్బంది విభాగాలతో సైతం సమన్వయం చేసుకోవాలని అదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పైనుంచి ఇచ్చిన అదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయించే బాధ్యత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లదేనని కమిషనర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్ నాగరాజు, మునిస్వామి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పీ-4 నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ-4 కార్యక్రమంలో భాగంగా సింగపూర్ టేకూరి నాగేశ్వర్‌రావు భానకచర్ల గ్రామంలో నిరుపేదలైన ఎస్ రామలింగమ్మ, రామరావు వృద్ధ దంపతులకు రూ.3 లక్షల వ్యయంతో గృహాన్ని నిరి ్మంచారు. ఈగృహ ప్రవేశానికి నందికోట్కూరు ఎమ్మెల్యే జయసూర్య హాజరయి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు పీ-4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించి వారి అవవసరాల మేరకు అభివృద్ధి చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రూపొందించడం జరిగింది. అందులో భాగంగా నంద్యాల జిల్లాలో వేంపెంట గ్రామానికి చెందిన టేకూరి నాగేశ్వర్‌రావు మార్గదర్శకులుగా ముందుకు వచ్చి భానకచర్ల గ్రామంలో నిరుపేద అయిన రామరావుకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే జయసూర్య నాగేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపునందుకుని కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషం అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రవీంద్ర నాథ్‌రెడ్డి, టేకూరి రామసుబ్బమ్మ, హరినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు, గోవిందు, పూసల కృష్ణయ ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్, ఎంపీడివో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ వివిధ గ్రామాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడుకు నివాళులు అర్పించిన ఎస్పీ



**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి పురష్కారించుకొని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతు వెంకటాద్రినాయుడు సామాన్యులకే కాకుండా పాలకులకు కూడా ఆయన ఆదర్శప్రాయమని ఆయన కొనియాడారు. తెలుగునేల గర్వించదగ్గ గొప్ప పాలకుల్లో ఆయన ఒకరని, పాలనా దక్షత..ఆధ్యాత్మిక సేవ 1783 నుండి 1816 వరకు దాదాపు 33 ఏళ్ళ పాటు సాగిన ఆయన పాలన చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయమన్నారు. కృష్ణా తీరంలోని అమరావతిని రాజధానిగా చేసుకొని ఆ ప్రాంతాన్ని గొప్ప అధ్యాతిక సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేవాలయాల నిర్మాణం, క్షత్రాల అభివృద్ధి, మానవతా దృకృథం, దానగుణం, యాత్రికుల సౌకర్యార్థం కాశీ నుండి రామేవ్వరం వరకు వెళ్ళే యాత్రికుల కోసం సత్రాలు, అన్నదానాలుచేసిన మహానీయుడని ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అదికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతముగా పరిష్కరించాలి

**: రీ ఓపన్ అర్జిలపై ప్రత్యేక దృష్టి అవసరము**

**నంద్యాల ,ఏప్రిల్ 27,ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ప్రజా సమస్యలను నిర్దేశిత గడువు దాటకుండా వేగవంతముగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు రాజకుమార అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్లఓని పిజిఅర్‌యస్‌హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరాస్కర వేదిక కార్యక్రమంలో అమెప్రజల నేండి వినతులు స్వీకరించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలనుండివచ్చింన అర్జిలను అలశ్యము చేయకుండా సమయపాలనతో పరిస్కరించాలన్నారు. ముఖ్యగంగ రీ ఓపన్ అయిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను పరిస్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అదికారులు లాగిన్‌లల్లో నమోదైన 153 అర్జిలు ఇంకా ఓపన్ చేయబడలేదని గుర్తించిన కలెక్టరు వెంటనే వాటిని పరిశీలించి చర్యలు ప్రారంబించాలని అదేశించారు. అలాగే ముఖ్యమంత్రి కార్యాలయాల పరిదిలో రీ ఓపన్ అయిన అర్జిలను ప్రోదాన్యతతోతీసుకుని త్వరితగతిన పరిస్కిరించాల న్నారు. రెవెన్యు సర్వే



పంచాయితీరాజ్ పోలీస్ మున్సుపల్ అడ్మినిస్టేషన్ దేవాదాయ హౌసింగ్ తదితరశాఖలకు సంబందించిన కేసులు అదికంగా రీ ఓపన్ అవుతున్న నేపద్యములో అయా సమగ్ర పరిస్కారానికి కృసి చేయాలని కలెక్టరు అదేశించారు.

రెవెన్యుక్లినిక్స్‌ద్వారా 159 అర్జిలస్వీకరణ భూ సమస్యలను సమగ్రంగా పరిస్కారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవున్యు క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టరు తెలిపారు.క్షుత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగవంతముగా పరిస్కరించే అవకాశం ఈ క్లినిక్స్ ద్వార లబిస్తోందన్నారు,. ఈక్లినిక్స్ ద్వారా 159 దరఖాస్తులు స్వీకిరించగా వాటిలో గ్రామ,వర్డు సచివాలయం సేవలనకు సంబందించినవి 4 అండంగలన సవరనణ లు 28, చుక్కల భూములు 22 ఎ భూముల సమస్యలు 25 అసైన్డ్ద కోర్టు అర్‌ఓఅర్ సంబందియి 35 సర్వే రీ సర్వే అంశాలు 24 దేవాదాయ వక్స్ భూములు 10యున్నట్లు వివరించారు. పిజఅర్‌యస్‌లో స్వీకరించినముఖ్యమైన అర్జిలు బనగానపల్లె మండలం బిసి కాలనీక చెందిన తాజున్ అనే మహిళ తనకు ఒంటరి మహిళ పింఛను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు పాములపాడు మండలం లింగాల గ్రామానికి చెందిన పూజల నాగేశ్వరరెడ్డి తన భూమి సర్వే నెంబరు 148లో 3.8 ఎకరాలు అన్‌లైన్పఏసి పాస్ బుక్కు ఇప్పించాలని కోరారు.నంద్యాల పట్టణంలోని రైతునగరును చెందిన పిక్కిలి జయమ్మ ప్రాంతంలో సిమెంటు రోడ్డు డ్రైనేజి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మౌళిక వసతలు కల్పించాలని అర్జి సమర్పించారు.

# స్వీయ జనగణనలో ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ప్రజలకు ఆదర్శంగా..!

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహిస్తున్న జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు శాసనసభ్యులు బివి. జయనాగేశ్వర రెడ్డి స్వీయ గణన నమోదు చేసుకుని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ముందుగా నమోదు చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డికి తహసీల్దార్ కె. శ్రీనివాసులు , డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ మరియు రెవెన్యూ అధికారి మోహన్ బాబు కలిసి సెన్సస్ షీల్డు అందజేశారు. జనగణన ప్రక్రియ



దేశాభివృద్ధికి ఎంతో కీలకమని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే సమగ్ర జనగణన సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు స్వీయ గణన నమోదు చేసుకుని ప్రభుత్వానికి సరైన సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కొరత లేదు ఎందుకు మంది వస్తున్నారు



**: ఆర్డీవో నరసింహులు**

**డోన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పెట్రోల్ డీజిల్ ఎటువంటి కొరత లేదని డోన్ ఆర్డిఓ ఎస్ నరసింహులు సిఐ ఇంతియాజ్ భాష తాసిల్దార్ రవికుమార్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి లు అన్నారు సోమవారం పట్టణంలోని నయారా పెట్రోల్ బంకు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు భారత్ పెట్రోల్ బంకు దగ్గర అధికారులు ప్రజలను ఉద్దేశించి అవగాహన కల్పించారు అపోహాలు నమ్మొద్దని తప్పుడు సమాచారంతో బంకులు దగ్గర అధికమంది వచ్చి అధికంగా పెట్రోల్ డీజిల్ వేయించుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది అవుతుంది తప్ప డీజిల్ పెట్రోల్ ఏమి కొరత లేదని అధికారులు తెలియజేశారు అంతకుముందు బంక్ యజమాని మర్రి చక్రపాణి తో కలిసి పెట్రోల్ బంకుకు ఎప్పుడెప్పుడు ఎన్ని లీటర్లు వస్తున్నాయి వాటి వివరాలను తెలుసుకున్నారు గతంలో ఒక ట్యాంకర్ పెట్రోలు ఎన్ని రోజులకు అయిపోయేది ఇప్పుడు ఎన్ని రోజులకు అయిపోతుంది అనే వాటి పైన అధికారులు పరిశీలించి వన్ కేజమాని మర్రి చక్రపాణి అడిగి తెలుసుకున్నారు మరి చక్రపాణి మాత్రం పెట్రోల్ డీజిల్ కొరత ఏం లేదని మాకు యధావిధి గానే మాకు సప్లై అవుతుందని ప్రజలు తెలుసుకోకుండా అధిక సంఖ్యలో వచ్చి ఎక్కువ లీటర్లు కొనుగోలు చేస్తున్నారని అందువల్లే ఇంత మంది కనబడుతున్నారని అధికారులకు వివరించారు ఆర్డిఓ మర్రి చక్రపాణి తో మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇన్ టైం లోనే పెట్రోల్ డీజిల్ ను అందుబాటులో ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని పెట్రోల్ బంక్ యజమానికి సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల గిద్దలూరు ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

**: అసుపత్రిలో చికిత్స పొందుతున్న 25 మంది పసుపు కూలీలు**

**నంద్యాల ,ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి :** రెక్కాడితే గాని డొక్కాడని కూలీలకు రోడ్డు టెర్రర్ రూపములో కన్నెర చేయడముతో కూలీ డబ్బులు చేతి అందకుండానే ప్రమాదానిక గురి కావడముతో బందువుల రోధనతో అసుపత్రి ప్రాగంగణము దద్దరిల్లింది. వివరాలలోకి వెళ్లితే నంద్యాల మండలం గాజుపల్లె గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు చనిత్యము ప్రకాశంజిల్లా గిద్దలూరు సమీపములోని చెన్నంశెట్టిపల్లెకు పసుపుపొలాలో పని చేయుటకు వెళ్లుతున్నారు. వీరనంతా ఒకగ్రూపుగా ఏర్పడి ఒక



బోలోరావాహనములో నిత్యము వెళ్లి వస్తున్నారు. అందులో బాగాంసోమవారము ఉదయం 25 మంది మహిళా కూలీఉల బొలోరా వాహనము ఎక్కి కూలీ పనులకు చెన్నంశెట్టిపల్లెకు బయలుదేరారు. అయితే



గిద్దలూరు ఘాట్ రోడ్డులో రోడ్డు టెర్రర్ వారి వెంట పడింది. దీనితో వాహనము అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదములో ఎవకిరి ప్రణహానీ కలుగ లేదు కాని 25మంది కి తీవ్ర గాయాలు అయ్యాయి.దీనితో 108 అంబులెన్సులో వారందరినీ నంద్యాల ప్రభుత్వం అసుపత్రిక తరలించి చికిత్స అందిస్తున్నారు నంద్యాలతాలూక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు మరింత సులభతరం చేసేందుకే నూతన ఆవిష్కరణలు

**కర్నూలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మారుతున్న కాలానుగుణంగా సరికొత్త సాంకేతికతను ఎప్పటి కప్పుడు జోడిస్తూ రైతులకు మరింత సులభతరం చేసేందుకే నూతన ఆవిష్కరణల నుండి మూడు నూత్ననగా డిజి ట్రాక్ పీపీ 46 ఐ, 4 డబ్ల్యూడి, డిజి ట్రాక్ పీపీ 43ఐ ప్లస్, డిజి ట్రాక్ పీపీ 41 ఐ.. లు తమ కంపెనీ పరిచయం చేసిందని ఎస్కార్ట్స్ కుబోట చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నందా తెలిపారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటో, బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రా లతో కలసి విడుదల చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సిరీస్ ట్రాక్టర్లు అన్ని అధికృత పవర్ ట్రాక్ డీలర్ షిప్ లో వద్ద అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. డిజిట్రాక్ తన వినూత్నమైన డిజైన్, విశేష పనితీరుతో యువత, అభ్యుదయ రైతుల మనసు గెలుపొంది, బలమైన గుర్తింపును సాధించినట్లు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటో పేర్కొన్నారు. ఐదు మోడల్ పూర్తిస్థాయి సీరియస్ గా విస్తరించడం సహజమైన పరిణామం అన్నారు. దేశ వ్యాప్తంగా ఉత్పత్తులు మరింతగా విస్తరించేందుకు పవర్ ట్రాక్ వ్యాపారంలో దీనిని ప్రధాన భాగస్వామిగా మార్పు చేసేందుకు సదావకాశంగా భావిస్తున్నట్లు చెప్పారు. స్టైల్ టు కిల్, పెర్ఫార్మన్స్ టు త్రిల్ అనే నినాదంతో వస్తున్న ఈ కొత్త డిజి ట్రాక్ సీరిస్ లో పెద్ద ఇంజన్, 12+3 గేర్ బాక్స్, గంటకు 40 కీ. మీ. గరిష్ట వేగంతో కూడిన 5 మోడల్ తెస్తున్నట్లు ట్రాక్టర్ బిజినెస్ డివిజన్ చీఫ్ అధికారి నీరజ్ మెహ్రా వెల్లడించారు. 45 నుండి 55 హెపి విభాగంలో కూడా అత్యాధునిక ట్రాక్టర్ సామర్థ్యాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. అందుకే తమ కస్టమర్లు దీనిని బ్లాక్ పాంథర్ అనే పేరు పెట్టడంలో ఆశ్చర్యం చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు.

# మూడు ధమనులతో క్లిష్ట కిడ్నీ మార్పిడి విజయవంతం



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు చెందిన 23 ఏళ్ల యువకుడు కిడ్నీ వైఫల్యంతో బాధపడుతూ, 8 నెలలుగా డయాలిసిస్ తీసుకుంటున్నాడు. దాత కిడ్నీలో మూడు ధమనులు ఉండటం వల్ల కేసు క్లిష్టంగా మారి, ఇతర ఆసుపత్రులు శస్త్రచికిత్సకు ముందుకు రాలేదు. తరువాత కర్నూలులోని మెడికవర్ హాస్పిటల్స్‌ను సంప్రదించగా, నిపుణులైన వైద్య బృందం సవాల్‌గా స్వీకరించి శస్త్రచికిత్సకు సిద్ధమైంది. రోగి తల్లి కిడ్నీ దానం చేయగా, అన్ని పరీక్షలు పూర్తి చేసిన తరువాత అత్యంత జాగ్రత్తగా ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో డా. ఎస్. అబ్దుల్ సమద్, డా. సిద్ధార్థ్ హెరూర్ కీలక పాత్ర పోషించారు. అనస్తీషియా బృందం, ఓటీ సిబ్బంది సహకారంతో ఇది విజయవంతమై, రాయలసీమలో ఈ తరహా క్లిష్ట మార్పిడి మొదటిసారిగా నిలిచింది.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పంపిణి చేశారు. ఎర్రగూడూరు గ్రామానికి రిషికేష్ కుటుంబానికి రూ.4 లక్షలు, మిట్టకందాల గ్రామానికి చెందిన సురేష్ కుటుంబానికి రూ.48,763లు, పాములపాడు గ్రామానికి చెందిన కలబండి మరియమ్మ కుటుంబానికి రూ.40,350లు, వేంపెంట గ్రామానికి చెందిన మౌలిక కుటుంబానికి రూ.20,464ల చెక్కులను ఎమ్మెల్యే జయసూర్య పంపిణి చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఎంతోగానో అసరగా నిలుస్తుందని ప్రతికుటుంబానికి ముఖ్యమంత్రి సహాయం అందిస్తున్నారని అండగా నిలుస్తున్నారని బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు.

# రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు సేవలు చిరస్మరణీయం

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారించడంలో విశేష కృషి చేసి ప్రజల రాజుగా పేరు పొందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సీజీఆర్ఎస్ హాల్‌లో వెంకటాద్రినాయుడు జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రముఖ జమిందారులలో ఒకరని తెలిపారు. గుంటూరు జిల్లా అమరావతి ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని ఆయన పరిపాలన సాగించారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ధార్మిక సేవలు, వ్యవసాయం అభివృద్ధి, పట్టణ నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలు అపారమని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయలక్ష్మి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గుణ భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ విగ్రహం ధ్వంసం

**కొత్తపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామ సమీపంలో తిమ్మరాజు కుంట వద్ద కొలువుదీరిన గంగమ ్మ దేవాలయంలో గంగమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం ఉపాధి పనులకు వెళ్లిన కూలీలు అమ్మవారి విగ్రహం రెండు చేతులు విరిగి ఉండి అమ్మవారి విగ్రహాన్ని కదల్చిన అనవాలు గుర్తించారు. గుప్త నిధుల కోసమే అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.